ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 19 | పేజీలు: 6 | వెల: రూ.3/- | ఆదివారం 3 మే 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# జూన్ 1 నాటికి హెల్త్ కార్డులు

## 100 రోజుల్లో రూ.6000 కోట్ల బకాయిల చెల్లింపు

వేతన సవరణపై పీఆర్సీ నివేదికను వెంటనే ఇవ్వాలని ఆదేశాలు

ప్రభుత్వ నిర్ణయాలతో మే 5న తలపెట్టిన ధర్నాను విరమించుకున్న ఉద్యోగ సంఘాలు

ఉద్యోగుల సమస్యల పరిష్కారం తమ బాధ్యత అని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి

ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం వరాలు



**హైదరాబాద్, మే 2 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగు కీలకమైన శుభవార్తలు చెప్పారు. ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలతో శనివారం జరిగిన సమావేశంలో వారి దీర్ఘకాలిక డిమాండ్లపై సానుకూలంగా స్పందించారు. ఈ నిర్ణయాలతో సంతృప్తి చెందిన ఉద్యోగ సంఘాలు, మే 5న తలపెట్టిన ధర్నాతో పాటు ఇతర నిరసన కార్యక్రమాలను విరమించుకుంటున్నట్లు ప్రకటించాయి. సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో ఉద్యోగుల సేవలను సీఎం ఈ సందర్భంగా అభినందించారు.

**జూన్ 1 నాటికి హెల్త్ కార్డులు**

ఉద్యోగులందరికీ ఆరోగ్య భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు జారీ చేయాలన్న ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం, జూన్ 1వ తేదీ నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేసి కార్డులు అందజేస్తుందని స్పష్టం చేశారు.

**100 రోజుల్లో రూ.6000 కోట్ల బకాయిల చెల్లింపు**

పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే 100 రోజుల్లో రూ.6,000 కోట్లను విడుదల చేయనున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ నిధులను ఏ ప్రాధాన్యతా క్రమంలో ఎవరికి ముందుగా చెల్లించాలనే నిర్ణయాన్ని ఉద్యోగ సంఘాలకే వదిలివేస్తున్నట్లు ఆయన తెలపడం విశేషం.

**పీఆర్సీ నివేదికపై తక్షణ ఆదేశం**

ప్రభుత్వ ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వేతన సవరణ (పీఆర్సీ) అంశంపైనా సీఎం స్పష్టత ఇచ్చారు. పీఆర్సీ నివేదికను తక్షణమే ప్రభుత్వానికి సమర్పించాలని సంబంధిత కమిషన్‌ను ఆదేశించారు. నివేదిక అందిన వెంటనే జీతాల పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, ఇందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు 67,760 ఉద్యోగాలను భర్తీ చేసిన విషయాన్ని గుర్తుచేశారు.

**రెండు నెలలకోసారి సమావేశం**

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతర సంప్రదింపుల ప్రక్రియను ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం తెలిపారు. ఇకపై ప్రతి రెండు నెలలకోసారి ఉద్యోగ సంఘాలు సమావేశమై, తమ సమస్యలు, ఆందోళనలపై ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించాలని సూచించారు.



ఈ నెల 4న తెలంగాణ

# కేబినెట్ భేటీ

## పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన భేటీ కానున్న రాష్ట్ర మంత్రివర్గం

ఎల్లుండి మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో సమావేశం

పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం

**హైదరాబాద్, మే 2 (ప్రభాత ఉదయం)**

రాష్ట్ర మంత్రివర్గం ఎల్లుండి సమావేశం కానుంది. సచివాలయంలో ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుంది. తుమ్మిడిహెట్టి బ్యారేజీపై కేబినెట్ చర్చించనున్నట్లు తెలుస్తోంది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద 150 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తరలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల నిర్వహించిన సమావేశంలో నిర్ణయించారు. కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ : తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించేందుకు నాలుగు మార్గాలు ప్రతిపాదనలో ఉన్నాయి. వీటిపై కేబినెట్ చర్చించి, నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. ఉద్యోగులు, ఫించనర్ల సమస్యలు, డిమాండ్లపై మంత్రి మండలి చర్చించనున్నట్లుగా తెలుస్తోంది. ఉద్యోగులు, పింఛనర్ల పెండింగ్ బిల్లులు 100 రోజుల్లో క్లియర్ చేయాలని భావిస్తున్న ప్రభుత్వం, అందుకు సంబంధించిన కార్యాచరణపై కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకోనుంది. పెండింగ్ డీఏలు, ప్రభుత్వం నగదు రహిత చికిత్సలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, కొత్త ఆసరా ఫించన్లు, తెలంగాణ ఉద్యమకారుల కోసం కార్యక్రమాలు, ఇందిరమ్మ బీమా ..మిగతా 2లో


అధికారంలోకి వస్తే

# పూర్తి ఉచిత విద్య

రాష్ట్రంలో అన్ని వర్గాల రక్షణే తమ పార్టీ ధ్యేయమన్న కవిత

తాము అందిస్తామని హామీ

ప్రతి వ్యక్తికి నాణ్యమైన వైద్యం అందిస్తామన్న కవిత



**హైదరాబాద్, మే 2 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త రాజకీయ శక్తిగా 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్)ను ఆవిష్క రిస్తూ మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన చేశారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన 'మీట్ ది ప్రెస్'లో మాట్లాడిన ఆమె, రాష్ట్రంలోని అన్ని వర్గాల రక్షణే ధ్యేయంగా తమ పార్టీ పనిచేస్తుందని తెలంగాణ రక్షణ సేన పార్టీ చీఫ్ కవిత స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వాలకు 'అమ్మలా' ఆలోచించే హృదయం లేదని కవిత విమర్శించారు. "నేను అమ్మలా పరిణితి ..మిగతా 2లో

# బతుకమ్మకుంట వివాదంపై స్పందించిన హైడ్రా కమిషనర్



సర్వే ఆఫ్ ఇండియా ప్రకారం అక్కడ చెరువు ఉందని స్పష్టమైందని వెల్లడి

హైకోర్టు డివిజన్ ఉత్తర్వులను పాటిస్తున్నామన్న హైడ్రా కమిషనర్

**హైదరాబాద్, మే 2 (ప్రభాత ఉదయం)**

పాతబస్తీలోని ఫాతిమా విద్యాసంస్థల నిర్మాణాలపై రెవెన్యూ, నీటి పారుదల శాఖాధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి సల్కం చెరువు ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించాలని హైకోర్టు ఆదేశించిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఫాతిమా విద్యాసంస్థలో ఉన్న భవన నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? లేదా అనే అంశాలను తేల్చాలని జీహెచ్ఎంసీకి హైకోర్టు ఆదేశించినట్లు రంగనాథ్ తెలిపారు. ఫాతిమా విద్యా సంస్థలపై హైకోర్టు ఆదేశాల మేరకు నడుచుకుంటామని ఆయన వెల్లడించారు. పేదల ఇళ్లనే కూల్చేస్తున్నామనేది అవాస్తవం : బతుకమ్మకుంట పునరుద్ధరణలో హైకోర్టు ఆదేశాల మేరకు ఇప్పటికే అక్కడ ఉన్న బోర్డులు తొలగించినట్లు రంగనాథ్ తెలిపారు. చెరువులో తన స్థలం ఉందంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి చెబుతున్న మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదని, హక్కులకు సంబంధించిన అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందన్నారు. పేదల ఇళ్లనే హైడ్రా కూల్చివేస్తుందన్న దుష్ప్రచారాన్ని ఆయన కొట్టేశారు. కొంతమంది పెద్దలు వెనుక ఉండి ప్రభుత్వ స్థలాలు, ఎఫ్‌టీఎల్ పరిధిలో పేదలతో గుడిసెలు వేయించి తతంగాన్ని నడిపిస్తున్నారన్నారు.

కాంగ్రెస్ అరాచకాలపై

# ప్రజలు తీవ్ర ఆగ్రహం

కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాదు


ప్రజలు మరో 20 ఏళ్లు ఓటు వేయరు: కేటీఆర్

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందన్న కేటీఆర్



**హైదరాబాద్, మే 2 (ప్రభాత ఉదయం)**

కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలు, అవినీతి, కుంభకోణాలను చూసి ప్రజలు మరో ఇరవై ఏళ్లు ఆ పార్టీకి ఓటు వేయరని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల అవినీతి బాగా పెరిగిపోయిందని అన్నారు. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చిందని, ఇప్పుడు చేతులెత్తేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ చేస్తున్న అరాచకాలు చూసిన ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ..మిగతా 2లో



ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

# ఫీజు గడువు పెంపు

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లింపు గడువు తేదీ పెంపు

మే 4 సాయంత్రం ఐదు గంటల వరకు చెల్లించి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం - మే 13 నుంచి పరీక్షలు

**హైదరాబాద్, మే 2 (ప్రభాత ఉదయం)**

రాష్ట్రంలో ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షకు ఫీజు గడువు తేదీని మే 4 వరకు పొడిగించారు. ఇంటర్ మొదటి, రెండో ఏడాది రెగ్యులర్, ఫెయిలైన విద్యార్థులు నాలుగో తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఫీజును చెల్లించి దరఖాస్తులు చేసుకునేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించారు. అయితే ఆలస్య రుసుము (లేట్ ఫీజు) కింద రూ.3 వేలు చెల్లించాల్సి ఉంటుంది. మే 13 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు : మే 13వ తేదీ నుంచి 21 వరకు సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. మే 22వ తేదీ నుంచి 25 వరకు ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించనున్నారు. రెగ్యులర్ విద్యార్థులతో పైచదువులకు వెళ్లేందుకు వీలుగా ..మిగతా 2లో



# కారుపై పడిన భారీ వృక్షం

## నలుగురు టీచర్లు దుర్మరణం

**న్యూఢిల్లీ, మే 2 (ప్రభాత ఉదయం)**

కుల్లూ: హిమాచల్‌ప్రదేశ్‌లోని కుల్లూ జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. తీవ్ర తుపాను నేపథ్యంలో ఓ భారీ వృక్షం కారుపై కూలిన ఘటనలో నలుగురు మహిళా ఉపాధ్యాయులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో మరో ముగ్గురు తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే.. ఏడుగురు వ్యక్తులు కలిసి పాఠశాల నుంచి బొలేరో వాహనంలో ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వీరిలో ఆరుగురు మహిళా ఉపాధ్యాయులు కాగా.. ఒకరు డ్రైవర్. శనివారం ..మిగతా 2లో

### ఈ నెల 4న తెలంగాణ
# కేబినెట్ భేటీ

మొదటి పేజీ తరువాయి...

పథకం తదితర అంశాలపై కూడా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం. ఇటీవల భేటీలో తీసుకున్న కీలక నిర్ణయాలు ఇవే : ఇటీవల జరిగిన సమావేశంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలకు నామినేట్ పద్ధతిన పాలక వర్గాలను నియమించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గచ్చిబౌలి స్టేడియాన్ని పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేయాలని కేబినెట్ నిర్ణయించింది. అదే విధంగా ఉద్యోగులకు సంబంధించిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ సహా పలు కీలక అంశాలపై ఇటీవల జరిగిన కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.

# అధికారంలోకి వస్తే పూర్తి ఉచిత విద్య

మొదటి పేజీ తరువాయి...

చెందుతానని అంటే చాలా మంది ఎగతాళి చేశారు. కానీ అమ్మలా లాలించి పాలన చేసినప్పుడే ప్రజలకు అసలైన న్యాయం జరుగుతుంది” అని ఆమె స్పష్టం చేశారు. సామాన్యుడి ఆదాయంలో 60 శాతం విద్య, వైద్యానికే ఖర్చవుతోందని ఆవేదన వ్యక్తం చేసిన కవిత, తమ పార్టీ అధికారంలోకి వస్తే విప్లవాత్మక మార్పులు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా వారు ఎంత వరకు చదువుతారో అంత వరకు పూర్తి ఉచిత విద్యను అందిస్తామని, దీనికి సంబంధించిన ఆర్థిక ప్రణాళిక తమ వద్ద సిద్ధంగా ఉందని వెల్లడించారు. తమ ప్రభుత్వం వస్తే... క్యాన్సర్ వంటి మహమ్మారి సోకితే నిరుపేదలు ప్రాణాలు వదులుకోవాల్సిన అవసరం లేదని, ఎంత ఖర్చైనా సరే ప్రభుత్వమే భరించి ప్రతి బిడ్డకు నాణ్యమైన వైద్యం అందిస్తుందని భరోసా ఇచ్చారు. రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల వద్ద ప్రాణాలు విడుస్తుండటం తనను కలచివేసిందని కవిత అన్నారు. ధాన్యం ఎగుమతి కోసం ప్రత్యేక కమిటీ వేసి రైతులకు మద్దతు ధరతో పాటు ఆత్మగౌరవం కల్పిస్తామన్నారు. యువత కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. 18-45 ఏళ్ల యువతకు వారి ఐడియాలజీ ఆధారంగా రూ. 2 లక్షల నుంచి రూ. 20 కోట్ల వరకు రుణాలు ఇస్తామని ప్రకటించారు. సచివాలయం వంటి భారీ కట్టడాల్లో వికలాంగుల కోసం కనీసం ర్యాంప్‌లు, ప్రత్యేక టాయిలెట్లు లేకపోవడం దారుణమన్నారు. ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులకు ఉచిత ప్రయాణం కల్పించకపోవడాన్ని ఆమె తప్పుపట్టారు.

### ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ
# ఫీజు గడువు పెంపు

మొదటి పేజీ తరువాయి...

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు కూడా త్వరగా నిర్వహిస్తామని ఇంటర్ బోర్డు సెక్రటరీ యోగితా రాణా ఇటీవలే తెలిపారు. అదేవిధంగా సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లింపులు ప్రక్రియ ఏప్రిల్ 13 నుంచే మొదలు పెట్టారు. వచ్చే మే 13వ తేదీ నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఇంటర్ రీకౌంటింగ్, రీ- వెరిఫికేషన్‌కు ఏప్రిల్ 13వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

ఇంటర్ ఫెయిలైన వారికి ప్రత్యేక తరగతులు : ఇంటర్ ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమయ్యేంత వరకు వరకు ఏప్రిల్ 16 ఉదయం 8 గంటల నుంచి ఒంటి గంట వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ ఆదర్శ పాఠశాలల టీచర్లను ఆదేశించారు. మే 13వ తేదీ నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో మే 12 వరకు ఫెయిలైన సబ్జెక్టుల్లో ప్రత్యేక తర్ఫీదు ఇవ్వాలని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని కూడా అందిస్తామని నవీన్ నికోలస్ పేర్కొన్నారు.

అయితే సమ్మర్ కావడంతో ఆన్‌లైన్ క్లాస్‌ల నిర్వాహణకు అవకాశం కల్పించాలని, తద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు 10-20 కి.మీ దూరం నుంచి ఎండలో రాకపోకలు సాగించాల్సినటువంటి అవసరం ఉండదని తెలంగాణ ఆదర్శ పాఠశాలల టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భూతం యాకమల్లు ఓ ప్రకటనలో ఆయన కోరారు.

## కాంగ్రెస్ అరాచకాలపై ప్రజలు తీవ్ర ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. నిన్న మోదీ ప్రభుత్వం వాణిజ్య సిలిండర్‌పై సుమారు రూ.993 పెంచిందని, ప్రజా వ్యతిరేక విధానాలకు ఇదే నిదర్శనమని అన్నారు. గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ ఎక్కడికక్కడ నిరసనలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

## కారుపై పడిన భారీ వృక్షం

మొదటి పేజీ తరువాయి...

సాయంత్రం 5గంటల సమయంలో షంషార్-గుగ్రా రహదారిపై బాలి ఓల్ సమీపంలో కొండపై ఉన్న భారీ వృక్షం వేగంగా వెళ్తున్న కారుపై విరిగిపడింది. దీంతో కారు లోయలోకి దూసుకెళ్లడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. స్థానికులు అప్రమత్తమై వాహనంలోని నాలుగు మృతదేహాలను బయటకు తీశారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కుల్లూ ఎస్పీ మదన్‌లాల్ కౌశల్ మాట్లాడారు. మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు తెలిపారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతుందన్నారు. మరోవైపు ఈ దుర్ఘటనపై హిమాచల్‌ప్రదేశ్ సీఎం సుఖ్విందర్ సింగ్ సుక్కు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సాయం చేయాలని, క్షతగాత్రులకు అవసరమైన వైద్యసాయం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## దళిత రత్న అవార్డు అందుకున్న కత్తుల సుధాకర్

**జనగామ జిల్లా ప్రతినిధి, మే 02 (ప్రభాత ఉదయం):**


అవార్డు అందుకుంటున్న సుధాకర్

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏప్రిల్ మాసంలో బాబు జగజీవన్ రామ్, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ మహనీయుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో దళితరత్న అవార్డుల ప్రధానోత్సవం శుక్రవారం రవీంద్రభారతిలో అట్టహాసంగా జరిగింది. రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం ఆదేశాల మేరకు, మహనీయుల ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్ రోజా రమణి, ఉత్సవ కమిటీ సభ్యుల చేతుల మీదుగా జనగామ జిల్లా,దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామా నికి చెందిన తెలంగాణ ఉద్యామా కారుడు కత్తుల సుధాకర్ ప్రతిష్టాత్మక దళిత రత్న అవార్డు ను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ మిద్దెపాక సిద్దులు, తదితరులు హాజరయ్యారు.



## రెడ్ హిల్స్‌లో నాలుగు రిజర్వాయర్ల శుభ్రపరిచిన అధికారులు

**హైదరాబాద్, మే 2 (ప్రభాత ఉదయం)**

గత నాలుగు వారాలుగా ఆసిఫ్‌నగర్ ఫిల్టర్ బెడ్స్ నుంచి రెడ్ హిల్స్ రిజర్వాయర్‌కు సరఫరా అవుతున్న నీరు పసుపు రంగులో కనిపిస్తున్నదని వినియోగదారుల నుంచి ఫిర్యాదులు అందాయి.జలమండలి క్యూఏటీ విభాగం పరీక్షల ప్రకారం నీరు కాలుష్యం కాలేదని, రంగు అనుమతిత పరిమితుల్లోనే ఉందని నిర్ధారించారు.అయితే సమస్య పరిష్కారానికి ఎండీ ఆదేశాల మేరకు ట్రాన్స్‌మిషన్ విభాగం 24 గంటల షట్‌డౌన్ చేపట్టి ఆసిఫ్‌నగర్ ప్లాంట్‌లోని బ్యాలెన్సింగ్ ట్యాంక్, కన్డ్యూట్‌ను శుభ్రపరిచింది. అదే సమయంలో రెడ్ హిల్స్‌లోని నాలుగు జీఎల్ఎస్ఆర్‌లు (31.50 ఎంఎల్ సామర్థ్యం) కూడ శుభ్రపరిచారు.ఈ పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. దీంతో నీటి రంగు సమస్య తగ్గుతుందని అధికారులు తెలిపారు.



## ఆసిఫ్‌నగర్ ఫిల్టర్ బెడ్స్‌ను సందర్శించిన ఎండీ అశోక్ రెడ్డి

**హైదరాబాద్, మే 2 (ప్రభాత ఉదయం)**

జలమండలి ఆధ్వర్యంలో ఉస్మాన్ సాగర్ కన్డ్యూట్ మరియు ఆసిఫ్‌నగర్ ఫిల్టర్ బెడ్స్‌లో చేపట్టిన శుద్ధీకరణ, నిర్వహణ పనులను శనివారం జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి పరిశీలించారు.ప్రణాళిక ప్రకారం చేపట్టిన పనులు నిర్దిష్ట సమయానికి పూర్తవ్వాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. షెడ్యూల్ ప్రకారం పనులను పూర్తి చేసి నీటి సరఫరాను పునరుద్ధరించాల్సిందిగా ఆదేశించారు.ఈ షట్‌డౌన్ సమయంలో ముఖ్యంగా చేపట్టిన పనుల్లో బ్యాలెన్సింగ్ ట్యాంక్ మరియు ఇంటేక్ చానెల్స్ శుభ్రపరిచే కార్యక్రమం, శానిటేషన్ (డిస్ఇన్ఫెక్షన్) చర్యలు ఉన్నాయి. అలాగే బ్యాలెన్సింగ్ ట్యాంక్ గోడలలో ఉన్న నిర్మాణాత్మక లీకేజీలను మరమ్మతులు పూర్తి చేశారు.గండిపేట సమీపంలో కన్డ్యూట్‌లో సుమారు 800 మీటర్ల పరిధిలో ఉన్న నీటి లీకేజీలను నియంత్రించేందుకు అవసరమైన మరమ్మతులు, శుద్ధి చర్యలు చేపట్టారు. ఈ పనులు ప్రస్తుతం ప్రణాళిక ప్రకారం కొనసాగుతున్నాయి.పనుల పురోగతిని పరిశీలించిన ఎండీ, నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం నాణ్యతతో పనులు పూర్తిచేయాలని, తద్వారా భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను దిశానిర్దేశం చేశారు.నీటి సరఫరా పునరుద్ధరణ విషయానికి వస్తే, ఆదివారం ఉదయం (3వ తేదీ) నాటికి ప్రణాళిక ప్రకారం సరఫరా తిరిగి ప్రారంభమవుతుందని జలమండలి అధికారులు తెలిపారు.

# బాక్సింగ్ ఒక ఆట మాత్రమే కాదని ఆత్మ రక్షణకు ఉపయోగపడుతుంది

### చిన్నారులు వేసవి సెలవులను వృథా చేసుకోవద్దు
### కవి రంగరాజు ప్రసాద్
### సెయింట్ మేరీస్ పాఠశాలలో బాక్సింగ్ లో ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్

**జనగామ జిల్లా ప్రతినిధి, మే 02 (ప్రభాత ఉదయం):**

జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు నందుగల సెయింట్ మేరీస్ పాఠశాలలో డివైయస్ఓ జనగామ వారి ఆధ్వర్యంలో బాక్సింగ్ లో ఎన్ఐ యస్ కోచ్ రాజు నేతృత్వంలో ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్ శనివారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ జైమోన్ థామస్, కవి, వ్యాఖ్యాత, ఆర్ ఎస్ ఆర్ ఫౌండేషన్


ఉచిత బాక్సింగ్ క్యాంపు ప్రారంభించిన కవి రంగరాజు ప్రసాద్ ప్రసాద్

అధినేత రంగరాజు ప్రసాద్, ఎస్ డి ఎఫ్ సెక్రటరీ గౌర్ సింగ్, అథ్లెటిక్స్ సెక్రటరీ గంగిశెట్టి మనోజ్ కుమార్, పిడి పొగాకుల కిరణ్ కుమార్, ఉపాధ్యాయుడు, దొమ్మాట సంపత్ గౌడ్, గుండ్ల కిషోర్ కిషోర్ లు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగరాజు ప్రసాద్ మాట్లాడుతూ చిన్నారులు వేసవి సెలవులను వృధా చేసుకోకుండా కోచ్ రాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని, క్రీడలు శారీరక విద్యకు సంధించినవని కావున మనసు ప్రశాంతంగా, శరీరం ఆరోగ్యంగా ఉన్నప్పుడే మన ఆలోచనలు సరిగా ఉంటాయని, ఆరోగ్యం అనేది ఇలాంటి బాక్సింగ్ వలన మనం చేసే ఎక్సర్సైజ్ వలన మన శరీరంలోని రక్తప్రసరణ బాగుంటుందని మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, మన దరిదాపుల్లోకి ఎలాంటి రోగాలు దరి చేరవని అందుకే చిన్నారులు బాక్సింగ్ లో శిక్షణ పొందాలని బాక్సింగ్ ఒక ఆట మాత్రమే కాదని ఆత్మ రక్షణకు కూడా ఉపయోగపడుతుందన్నారుకాబట్టి ఈ బాక్సింగ్ ఉచిత సమ్మర్ క్యాంపుకు తల్లిదండ్రులు వారి చిన్నారులను పంపించి వారి శారీరక విద్యకు తోడ్పడగలరని తెలిపారు.

# భూసార ఆధారిత ఎరువుల వాడకంతోనే రైతులకు నికర లాభాలు

### వ్యవసాయ వర్సిటీ ప్లానింగ్, మానిటరింగ్ సెల్ డైరెక్టర్ డాక్టర్ శశికళ

**సంగారెడ్డి, మే 2(ప్రభాత ఉదయం)**

ప్రతి రైతు కచ్చితంగా తమ పొలంలో భూసార పరీక్ష నిర్వహించుకొని, దాని ఆధారంగా పంటల సాగు, ఎరువుల యాజమాన్యం తోనే నికర లాభాలు అందుతాయని హైదరాబాద్ లోని జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్లానింగ్ అండ్ మానిటరింగ్ సెల్ డైరెక్టర్ డాక్టర్ శశికళ అన్నారు. సంగారెడ్డి జిల్లా రాయ్ కోడ్ మండలం లోని శిరూర్ గ్రామంలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతి పంటలో నాణ్యమైన అధిక దిగుబడులను సాధించాలంటే, అందుకు ఆ పొలంలో స్థూల, సూక్ష్మ పోషకాల లభ్యత, స్థాయి ఎంత ఉ




న్నాయోతెలుసుకోవాలని, మట్టి పరీక్ష ఆధారంగా, దానికి అనుగుణంగానే ఎరువులు వాడాలని ఆమె అన్నారు. స్థానికంగా అందుబాటులో ఉన్న సేంద్రియ వనరులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమగ్ర పోషక యాజమాన్యం చేపడితే ఎరువులు, పురుగుమందులు వాడాల్సిన అవసరం తగ్గించుకోవచ్చని ఆమె అన్నారు.హైదరాబాదులోని రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీ నుండి శాస్త్రవేత్తలు డా. ఎం. శాంతి, డా. అమరపల్లి గీత రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులకు ఏర్పాటుచేసినకార్యక్రమంలో మాట్లాడుతూ రైతులు పంటలు సాగు చేసేటప్పుడు నాణ్యమైన, అధిక దిగుబడి నాణ్యత సాధించేందుకు ఎరువుల వినియోగంలో మెలకువలు పాటించాలని కోరారు. అలాగే విచక్షణ రహితంగా ఎరువుల వాడకం, అధిక ఎరువులు వాడకంతో జరిగే అనర్థాలువివరించారు.కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఇస్మాయిల్ పటేల్ , మండల వ్యవసాయ విస్తరణ అధికారులు దీపిక, రైతులు అశోక్, సంగొండ, తదితరులు పాల్గొన్నారు

### పేద విద్యార్థులను చదువుకు దూరం చేసే
# జీవో నెంబర్ 7ను ఉప సంహరించుకోవాలి

### తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామక్రిష్ణ

**బుద్వేల్, మే 2 (ప్రభాత ఉదయం) :**

పేద విద్యార్థులను ఉన్నత విధ్యకు దూరం చేసే జీవో నెంబర్ 7ను ఉప సంహరించుకోవాలని, లేని పక్షం లో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులతో కలసి ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని తెలంగాణ రాష్ట్ర విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామక్రిష్ణ ప్రభుత్వానికి సూచించారు. శనివారం ఆయన రాజేంద్రనగర్ లో విలేకరుల తో మాట్లాడారు. స్పష్టత లేని జీవో నెంబరు 7 వల్ల పేద విద్యార్థులు ఉన్నత విధ్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఫీజుల బకాయిలు విద్యార్థుల ఖాతాలలో ఎప్పుడు వేస్తారో స్పష్టత లేదన్నారు. ఫీజులు అందిన తర్వాత చెల్లిస్తాం అంటే కాలేజీ యాజమాన్యాలు అనుమతించే పరిస్థితి ఉంటుందా అని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయం విద్యార్థులపై పెను భారం మోపినట్లేనని, కార్పొరేట్ విద్యా సంస్థలకు ఫీజు దోపిడికి అవకాశం ఇచ్చినట్లేనన్నారు. ఫీజుల నియంత్రణ పై వేసిన కమిటీ


విద్యార్థులతో కలిసి మాట్లాడుతున్న వేముల రామక్రిష్ణ

కాలయాపన చేస్తున్న ప్రభుత్వం, ఎందుకు ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికే రూ.10వేల కోట్ల వరకు బకాయిలు పెండింగ్ లో ఉండటం వల్ల కాలేజీ యాజామాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. తిరిగి జీవో నెంబర్ 7ను తీసుకువచ్చి ఇబ్బందులు చేయవద్దన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు బాలక్రిష్ణ, ప్రేమ్, చరణ్. పి మనోహర్. ఓంకార్, శశిధర్, అమన్ తదితరులు పాల్గొన్నారు.

# పారా లీగల్ వాలంటీర్లు చట్టాలపై అవగహన కలిగి ఉండాలి

### జనగామ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ

**జనగామ జిల్లా ప్రతినిధి, మే 02 (ప్రభాత ఉదయం) :**

జనగామ జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్పర్సన్, జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ ఆధ్వర్యంలో శనివారం పారా లీగల్ వాలంటీర్లు చట్టాల పై మరియు భవిష్యత్తులో చేసే కార్యక్రమాల గురించి అవగాహన కలిగి ఉండాలని శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పారా లీగల్ వాలంటీర్లతో మాట్లాడుతూ ముఖ్యముగా నాలుగు విషయాల పై శ్రద్ధ చూపాలని, చదువు మధ్యలో ఆపేసిన పిల్లలను గుర్తించి వారిని చదువు బాటలో పడేటట్లు చూడాలి అన్నారు. బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. గ్రామ స్థాయి నుంచి ఎక్కువగా అవగాహన తీసుకురావా లని, 18 సంవత్సరాలు నిండని బాలికలకు వివాహము జరగకుండా చూడాలన్నారు. రెండవ విషయము పిల్లలకు మొబైల్ ఫోన్ కి దూరంగా ఉంచాలని, అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని ఈ బాధ్యతను తల్లిదండ్రు లు చూసుకునేటట్లు అవగాహన కలిగించాల న్నారు. పిల్లలు అపరిచిత వ్యక్తులకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ ఏ రూపంలో నైనా ఉదాహరణకు బబుల్ గమ్స్, చాక్లెట్స్, కూల్ డ్రింక్స్, స్టాంప్స్ మొదలగునవి ఏ రూపంలో అయినా ఉండవచ్చు అపరిచిత వ్యక్తుల నుండి తినే వస్తువులు ఏవి తీసుకోకూడదన్నారు. గ్రామాలలో పిల్లలకు, స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించాలి అన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ

నాలుగవ విషయము ఎవరికైనా అన్యాయం జరిగినప్పుడు జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి ఎస్.శ్రీదేవి, న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది, పారా లీగల్ వాలింటర్లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల క్రికెట్ పోటీలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు: మేకల దామోదర్ రెడ్డి



శ్రీనివాస్ గౌడ్ ను సన్మానిస్తున్న సీనియర్ జర్నలిస్టు మేకల దామోదర్ రెడ్డి




బహుమతులు తీసుకుంటున్న పాత్రికేయులు వారి కుటుంబ సభ్యులు




కార్యక్రమంలో పాల్గొన్న పాత్రికేయుల కుటుంబ సభ్యులు



మాట్లాడుతున్న రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్







డ్యాన్స్ చేస్తున్న చిన్నారులు



కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు

**బుద్వేల్, మే 2 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో శుక్రవారం శివరాంపల్లి లోని విజయానంద్ గార్డెన్ లో నిర్వహించిన క్రికెట్ పోటీలు, కుటుంబ సభ్యుల ఆటల పోటీల ను విజయవంతం చేసిన ప్రతి జర్నలిస్ట్ కు వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు సీనియర్ జర్నలిస్ట్ మేకల దామోదర్ రెడ్డి తెలిపారు. పోటీల నిర్వహణ కు సహకరించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ తో పాటు జర్నలిస్టు మిత్రులందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. క్రీడా పోటీల సందర్భంగా జర్నలిస్టు కుటుంబ సభ్యులకు భోజనాలు ఏర్పాటు చేసిన సీనియర్ జర్నలిస్టు పి సూర్యనారాయణ ను దేవుడు ఆశీర్వదించాలని ప్రార్థిస్తున్నామన్నారు. టెంట్ హౌస్ సామాగ్రిని ఇప్పించిన సీనియర్ జర్నలిస్ట్ పి సూర్యకిరణ్ కు ప్రత్యేకమైన వందనాలు తెలియజేశారు. టీ షర్ట్ లు హాట్ బాక్స్ లు ఇప్పించిన జర్నలిస్ట్ కరుణాకర్ , లస్సీ, టి ఇప్పించిన సీనియర్ జర్నలిస్టులు ఎం ప్రేమ్ రాజ్, ఎం బాలసుబ్రమణ్యం, రూ.10 వేలు ఇచ్చి సహకరించిన సీనియర్ జర్నలిస్టు ఏ పీ చారి, మంచినీటి ని అందచేసిన జర్నలిస్టు గద్దె యాదగిరి, చిన్నారులకు బహుమతులు ఇప్పించిన రామకృష్ణ కు, క్రీడాకారులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేయించిన జర్నలిస్టు రవి కి, పోటో లు తీయించిన జర్నలిస్టు శ్రీకాంత్ గౌడ్, గణేశ్, శాలువాలు జర్నలిస్టు పవన్ భారతి లకు ప్రత్యేక వందనాలు తెలియజేశారు. ఫ్లెక్సీ చేయించిన జర్నలిస్టు



చిన్నారులకు బహుమతులు ప్రదానం చేస్తున్న సీనియర్ జర్నలిస్టు అప్పారెడ్డి గూడెం భీమయ్య

మహేందర్ రెడ్డి, డీజే ఏర్పాటు చేసిన జర్నలిస్టు రాజు లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. క్యాప్ లను జర్నలిస్టు రవి సహకారంతో ఇప్పించడం జరిగిందన్నారు. నిర్వహణ కమిటీ సభ్యులు కె.నరసింహ , టి . వెంకటయ్య , యు శ్రీకాంత్, పి శివ చరణ్, రవి, ప్రశాంత్ రెడ్డి, ఎం ప్రేమ్ రాజ్, పి సూర్య కిరణ్, బి బాబు రావు, వర్కాల చందు, గద్దె యాదగిరి, కె మహేష్ లకు ప్రత్యేక వందనాలు తెలియజేశారు.

**ఐక్యంగా ఉండటం మంచిది : డీసీపీ ఎస్ శ్రీనివాస్**

జర్నలిస్టులో క్రికెట్ పోటీలను ఐకమత్యంతో వాడడం సంతోషంగా ఉందని రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్ అన్నారు. నిత్యం బిజీగా ఉండే జర్నలిస్టులు వారి కుటుంబ



జర్నలిస్టుల క్రికెట్ పోటీల గురించి వివరిస్తున్న అప్పారెడ్డి గూడెం భీమయ్య

సభ్యులతో కలిసి ఆటల పోటీలు నిర్వహించడం మంచి పరిణామమన్నారు. పోలీసులతో కలిసి జర్నలిస్టుల కుటుంబ సభ్యులు ఒకరోజు వన భోజనాలు చేసే ఏర్పాట్లను చేస్తే బాగుంటుందని అత్తాపూర్ ఇన్స్పెక్టర్ కె నాగేశ్వరరావు కు డీసీపీ ఎస్ శ్రీనివాస్ సూచన చేశారు.

**కుటుంబ సభ్యుల తో సరదాగా గడపడానికి క్రీడలు : సీనియర్ జర్నలిస్టు అప్పారెడ్డి గూడెం భీమయ్య**

సంవత్సరమంతా బిజీ గా ఉండే జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల తో సరదాగా గడపడానికి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందని సీనియర్ జర్నలిస్టు అప్పారెడ్డి గూడెం భీమయ్య అన్నారు. సహకరించిన సీనియర్ జర్నలిస్టు లు మ్యాడమ్ మధుసూదన్, బి అంజయ్య గుప్తా, ఏ పీ చారి, జర్నలిస్టులు ఎం బాల సుబ్రమణ్యం, పి సూర్య నారాయణ లకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.



విద్యార్థులను సన్మానించి మొక్క లను బహుకరిస్తున్న మాజీ కౌన్సిలర్ బి మీనా

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన
# విద్యార్థులకు సన్మానం

**మణికొండ, మే 2 (ప్రభాత ఉదయం) :**

2026వ విద్యా సంవత్సరంలో 10 వ తరగతి పరీక్షా ఫలితాల్లో పుప్పల గూడలోని త్రివేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు గండిపేట మండల స్థాయిలో ప్రథమ స్థానం లో నిలిచారు. శనివారం మణికొండ 5వ వార్డు మాజీ కౌన్సిలర్ బి. మీనా విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు స్వీట్లు పంచి, వారి విజయాన్ని కొనియాడుతూ ఆశీర్వదించారు. మణికొండ కు చెందిన బి ముత్యాలు విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏసీఆర్ఓ నరేష్ మాట్లాడుతూ, మండలంలో మొదటి స్థానం సాధించడం గర్వకారణమని, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి ఫలితమని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ తిరుమల రెడ్డి విద్యార్థులను అభినందించి, భవిష్యత్ ఉన్నత విద్యలో మరింత రాణించాలని ఆకాంక్షిస్తూ శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ అజయ్ పాల్గొన్నారు.

## రేపు రాజేంద్రనగర్ ఆర్డీఓ కార్యాలయంలో ప్రజావాణి

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 02(ప్రభాత ఉదయం)**



రాజేంద్రనగర్ ఆర్డీఓ కార్యాలయంలో ఈనెల 4వతేదీ సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇకపై ప్రతి సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10:30గంటల నుండి1 వరకు ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.ప్రజావాణి కార్యక్రమంలో రాజేంద్రనగర్ రెవిన్యూ డివిజన్ అధికారులు అందరు పాల్గొంటారని తెలిపారు.ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించుకోవచ్చాన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# హిందూ సమాజ సంఘటితతమే దేశ ప్రగతికి మార్గం







**దేశం,హిందూ ధర్మ రక్షణ కోసం పనిచేద్దాం..**

**హైందవ జనవాసినితో దద్దరిల్లిన హిందూ సమ్మేళనం..ఆధ్యాత్మిక సందడిలో.ప్రేమావతిపేట్ భవానకాలనీ.!**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 02(ప్రభాత ఉదయం)**

ప్రజలంతా భక్తిభావంతో దేశం కోసం,ధర్మం కోసం పనిచేయాలని శ్రీశ్రీశ్రీ దుర్గానంద పూరి స్వామీజీ పీఠాధిపతులు శ్రీమాతా అన్నపూర్ణేశ్వరికాశి విశ్వనాథ పీఠం అనంతలక్ష్మి,ముఖ్యవక్త రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత ప్రచార క్లింగం శ్రీధర్ జిగేల్,లు తెలిపారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వందసంవత్సరాలు పూర్తైన సందర్భంగా ప్రేమావతిపేట్ భవానకాలనీలోని ఇంద్రారెడ్డి పార్క్ ప్రాంగణంలో శనివారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది.వేషధారణలో హిందూ వాక్యాన్ని చాటి చెప్పేందుకు నాట్య ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు.అనుగ్రహ భాషణం చేస్తూ హిందూ ధర్మం విశిష్టతను శ్రీశ్రీశ్రీ దుర్గానంద పూరి స్వామీజీ పీఠాధిపతులు శ్రీమాతా అన్నపూర్ణేశ్వరికాశి విశ్వనాథ పీఠం అనంతలక్ష్మి, ముఖ్యవక్త రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత ప్రచారక్లింగం శ్రీధర్ జిగేల్ మహిళా భక్త జి.ప్రసన్నలక్ష్మి,లు తెలియజేశారు.ఈ సందర్భంగా హైందవ ధర్మ పరిరక్షణకు అందరూ కృషి చేయాలన్నారు.హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలని ప్రజలకు పిలుపునిచ్చారు.దేశ సమైక్యత కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని,మత మార్పిడులు,మత మార్పిడులు,మత విద్వేషాలు నిరోధించాలన్నారు.హిందూ సమాజాన్ని నేటి సమాజానికి యువత చెడు మార్గంలో వెళ్లకుండా హిందూ సమాజాన్ని కాపాడుకునేందుకు మన ముందున్న సవాలనే ఎదుర్కొంటూ హిందూ దేశంగా గర్వంగా చెప్పుకునేందుకు ముందుకు సాగాలని వక్తలు పేర్కొన్నారు.దేశానికి ఆత్మ హిందూ ధర్మం హిందూ సంస్కృతి మరియు హిందూ సమాజం కొరకు హిందువులందరూ ఐక్యంగా ఉండాలన్న ఉ ద్దేశంతోనే ఈ హిందూ సమ్మేళన కార్యక్రమాలు చేపడుతున్నట్టు వారు తెలిపారు.హిందూ సంప్రదాయాలు,విలువలను కాపాడుకోవడానికి, ప్రచారం చేయడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సంఘటితంగా పనిచేయాలని, మతమార్పిడులను నివారించి,ధర్మాన్ని ఆచరించి, భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు.ధర్మాన్ని రక్షించడం ద్వారానే మనం రక్షించబడతామని తెలిపారు.రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరూ మన హిందూ ధర్మాన్ని కాపాడుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి హిందువులందరినీ ఐక్యంగా ఉ ండాలన్నదే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.హిందువులపై హింసాత్మక చర్యలు జరుగుతున్నాయని,హిందువులను విడదీసే ప్రయత్నాలు,మత మార్పిడి చర్యలు,యువ తను వ్యసనాలకు దారి తీసే కుట్రలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాలు చేపడుతున్న హిందూ బంధువులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ధర్మాన్ని కాపాడుకునేందుకు గురువులను సాధువులను ఎన్నడూ మరువకూడదని ఆయన తెలిపారు.ప్రపంచంలో అత్యంత గొప్ప నాగరికత భారతదేశానిది అని అన్నారు.భారతదేశంలో ఉన్న సనాతన హిందూ ధర్మం గొప్పదనం ప్రపంచానికే తెలిసిందన్నారు. అయితే ఇంత గొప్పదేశంలో పుట్టిన మనకు దేశ ఔనత్యం గురించి తెలియదన్నారు. మన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు.ప్రజలంతా భక్తిభావంతో దేశం కోసం,ధర్మం కోసం పనిచేయాలని తెలిపారు.హైందవ ధర్మ పరిరక్షణకు అందరూ కృషి చేయాలన్నారు.

## ఈనెల 16న శివరాంపల్లిలో హిందూ సమ్మేళనం

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 02(ప్రభాత ఉదయం)**





ఈనెల 16వ తేదీన శివరాంపల్లిలో హిందూ మహాసమ్మేళనం నిర్వహిస్తున్నట్లు హైందవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. హిందూ మహా సమ్మేళనానికి సంబంధించిన ముందస్తు సమావేశం శనివారం శివరాంపల్లి శిశు మందిర్ పాఠశాలలో నిర్వహించారు.మే16 శనివారం సాయంత్రం శివరాంపల్లిలో హిందూ మహా సమ్మేళనాన్ని నిర్వహించేందుకు తీర్మానించారు. ఈ సమావేశంలో ధర్మ పరిరక్షణతో పాటు సమాజంలోని అన్ని వర్గాల మధ్య ఐక్యతను పెంపొందించే అంశాలపై ప్రధానంగా చర్చించారు.గ్రామ పెద్దలు, యువత, స్థానిక ప్రతినిధులు కమిటీ సభ్యులు చురుకుగా పాల్గొని,ప్రధాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు తమ విలువైన సూచనలు, సలహాలు అందించారు.ఐక్యత,సాంస్కృతిక విలువలు సామూహిక బాధ్యతల ప్రాముఖ్యతను స్పష్టంగా ప్రస్తావించారు.ఈ కార్యక్రమం పూర్తిగా సామాజిక సమరస్యత,సమాజ శ్రేయస్సు కోసమే నిర్వహించబడుతోందని,ఈ కార్యక్రమానికి ఎలాంటి రాజకీయ సంబంధం లేదని నిర్వాహకులు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్.చంద్ర రెడ్డి,నిర్వాహక కమిటీ సభ్యులు,శివరాంపల్లి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రజా పాలన బేష్: ఎమ్మెల్యే టీ ప్రకాశ్ గౌడ్

**బుద్వేల్, మే 2 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ లో ప్రజా పాలన బేష్ గా కొనసాగుతున్నదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో బాగంగా శనివారం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ స్థాయి సమావేశం రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అధ్య క్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే టీ ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, గతంలో రాజేంద్రనగర్ ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ లు ఎంతో దూరంలో ఉన్న కొల్లూర్ లో కట్టించారని, నేడు ఉన్న గ్రామంలోనే స్థలం ఉంటే రూ. 5లక్షలు ఇచ్చి ఇల్లు కట్టుకునే సౌకర్యం కల్పిస్తున్నారని, అలా శంషాబాద్ మండలంలో 1146 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి రూ. 5లక్షల జీవితభీమా సౌకర్యం కల్పించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. మణికొండ లో రూ.100 కోట్లతో డ్రైనేజీ పైపులైన్ల సౌకర్యం చేయడానికి ముందుకు రావడం సం తోషకరమన్నారు. రూ. 70 కోట్లతో శాస్త్రీపురం పై ఓవర్ నిర్మాణం చేయడం జరిగిందన్నారు మైలార్దేవుపల్లి నుంచి దుర్గానగర్ వరకు పై ఓవర్ నిర్మాణానికి రూ.330 కోట్లు మంజూరైనాయని, ఆ పనులు త్వరలోనే ప్రారంభమౌతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల



సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్


విద్యార్థులు బాగా రాణిస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు బాగా పనిచేస్తున్నారని కితాబునిచ్చారు. పాఠశాలలో స్వీపర్లు, వాచ్మెన్ కావాలని కోరడం జరిగిందని, ముఖ్యమంత్రి దానికి సానుకూలంగా స్పందించారన్నారు. రైతు భరోసా ద్వారా నియోజకవర్గం లోని 8,209 మందికి రూ.1196 కోట్లను అందజేయడం జరిగిందని, రైతు భీమా పథకం ద్వారా 81మం ది లబ్దిదారులకు రూ.4.05 కోట్లను కేటాయించామన్నారు. రూ.500 వంట గ్యాస్ సబ్సిడీని 19,162 మందికి నియోజకవర్గంలో ఇచ్చారన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రూ.59.15 కోట్ల లాభం మహిళలకు జరిగిందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 1,38,143 సర్వీసులకు 200 యూనిట్ల లోపు కరెంటు ను ఫ్రీగా ఇవ్వడం జరిగిందని, ద్వారా నియోజకవర్గానికి రూ.42.16 కోట్లు లాభం జరిగిందన్నారు. శాసనమండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ పాలన చాలా బాగుం దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తెల్లరేషన్ కార్డులు ఇచ్చారని, ఇంకా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును ఇస్తే బాగుంటుందన్నారు. పేదలకు ఇస్తున్న ఇండ్ల వద్ద మరమ్మత్తులు ప్రభుత్వం ద్వారానే చేయించాలన్నారు. మెడికల్ షాప్ లలో మత్తు మాత్రలు యువత కొనుగోలు చేస్తుం దని, దాని ద్వారా యువత జీవితాలు నాశనం అవుతున్నాయని, ఎక్సైజ్ అధికారులు మెడికల్ షాప్ లలో తనిఖీలు నిర్వహించి మత్తును కలిగించే మాత్రలను సీజ్ చేయాలన్నారు. చిన్నారులకు వాహనాలు ఇవ్వకుండ తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో పారిశుద్య విభాగంతో పాటు అని విభాగాలలో సిబ్బందిని నియమించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ బి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో పేదవారికి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. ఆరు గ్యారంటీల అమలు లో ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, మహిళలకు ఉ చిత బస్సు సౌకర్యం, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల ను కేటాయిం చడం, రేషన్ కార్డులు ఉన్న వారికి సన్న బియ్యం అందజేయడం లాంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతు వస్తుందన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్రెడ్డి ప్రభుత్వం ద్వారా అం దజేస్తున్న సంక్షేమ పథకాలను సమావేశంలో పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో శంషాబాద్ జోనల్ కమిషనర్ కె చంద్రకళ, రాజేంద్రనగర్, శంషాబాద్, గండిపేట్ తహసీల్దార్ లు బి రాములు, దత్తు, శ్రీనివాస్ రెడ్డి, అత్తాపూర్, రాజేంద్రనగర్ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు మల్లారెడ్డి, సురేందర్ రెడ్డి , శంషాబాద్ ఎక్సైజ్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, శం షాబాద్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గంద్ర దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అయిజలో నకిలీ ధ్రువపత్రాల గుట్టురట్టు


**ప్రింటింగ్ ప్రెస్ పై రెవెన్యూ అధికారుల దాడి**

**పోలీస్ కేసు నమోదు**

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 2 (ప్రభాత ఉదయం)**







నకిలీ ధ్రువపత్రాలు తయారు చేసి విక్రయిస్తున్న ముఠా గుట్టును అయిజ రెవెన్యు శాఖ అధికారులు రట్టు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అదార్ కార్డులో మార్పులు, చేర్పుల కొరకు అయిజ మున్సిపాలిటిలోని లక్ష్మీ నర్సింహ్మా ప్రింటింగ్ ప్రెస్ లో నకిలీ దృవపత్రాలను తయారు చేస్తున్నట్లు అయిజ తహసీల్దార్ జ్యోతికి ఫిర్యాదు అందింది. ఈ మేరకు శనివారం ఆర్.ఐ. రజినీకాంత్ రెడ్డి, జీపీవోలు జ్యోతి, రహమతుల్లా, బాలు తదితరులు అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో లక్ష్మీ నరసింహ ప్రింటింగ్ ప్రెస్ పై ఆకస్మిక దాడి చేసి, అక్రమ దందా గుట్టురట్టు చేశారు. ఈ సందర్భంగా ప్రింటింగ్ ప్రెస్ లో పెద్ద ఎత్తున నకిలీ ముద్రలను (స్టాంపులను) అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

**స్వాధీనం చేసుకున్న వివరాలు:**

వివిధ శాఖలకు సంబంధించిన గవర్నమెంట్ డాక్టర్లు, సర్పంచులు, హెడ్మాస్టర్లు, వివాహ ధ్రువపత్రాలు, ఆధార్ కార్డులు, ఎస్ఎస్సీ మెమోలతో సహా సుమారు 18 నకిలీ ముద్రలు లభ్యమయ్యాయి. వీటిలో రాయలసీమ వివిధ జిల్లాలకు మరియు గట్టు మండలానికి సంబంధించిన ముద్రలు ఉన్నాయి. కంప్యూటర్‌ను పరిశీలించగా, సుమారు 150కి పైగా నకిలీ పత్రాలు తయారు చేసినట్లు అధికారులు గుర్తించారు. అనంతరం, స్వాధీనం చేసుకున్న కంప్యూటర్ మరియు ఇతర సామగ్రిని తదుపరి దర్యాప్తు నిమిత్తం పోలీసు శాఖకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. రెవెన్యూ శాఖ అధిజారుల మేరకు అయిజ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ జ్యోతి మాట్లాడుతూ.. ముందస్తుగా వచ్చిన నమ్మదగిన సమాచారం మరియు ఫిర్యాదుల మేరకు అయిజ లోని ప్రింటింగ్ ప్రెస్ పై ఈ దాడులు నిర్వహించామని తెలిపారు. ఇలాంటి అక్రమ కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటామని ఆమె హెచ్చరించారు.



విద్యార్థులను సన్మానించి మొక్క లను బహుకరిస్తున్న మాజీ కౌన్సిలర్ బి మీనా

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

**మణికొండ, మే 2 (ప్రభాత ఉదయం) :**


2026 వ విద్యా సంవత్సరం లో 10 వ తరగతి పరీక్షా ఫలితాల్లో పుప్పలగూడలోని త్రివేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు గండిపేట మండల స్థాయిలో ప్రథమ స్థానం లో నిలిచారు. శనివారం మణికొండ 5వ వార్డు మాజీ కౌన్సిలర్ బి. మీనా విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు స్వీట్లు పంచి, వారి విజయాన్ని కొనియాడుతూ ఆశీర్వదించారు. మణికొండ కు చెందిన బి ముత్యాలు విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏసీఆర్ఓ నరేష్ మాట్లాడుతూ, మండలంలో మొదటి స్థానం సాధించడం గర్వకారణమని, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి ఫలితమని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ తిరుమల రెడ్డి విద్యార్థులను అభినందించి, భవిష్యత్ ఉన్నత విద్యలో మరింత రాణించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ అజయ్ పాల్గొన్నారు.

## కాకతీయ ఉన్నత పాఠశాలో పదవ తరగతి 2026 పరీక్ష ఫలితాల్లో ప్రభంజనం

**కూకట్ పల్లి, మే 2 (ప్రభాత ఉదయం)**



పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఎప్పుడూ ముందుండి తనకంటూ ఒక ప్రత్యేక సత్తా చాటిన జగద్గిరిగుట్ట కాకతీయ టెక్నో స్కూల్లో ఈ సారి చరిత్రలో మొదటిసారి గా 583 మార్కులు దొగిపర్తి దేదీప్య సాధించి తన ప్రతిభను చాటింది. ఈ సందర్భంగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ప్రథమ స్థానంలో నిలిచి 583 మార్కులు సాధించిన డోగిపర్తి దేదీప్య ను వారి తల్లిదండ్రులు డోగిపర్తి శ్రీనివాస్ నాగమణి లను, ద్వితీయ స్థానంలో నిలిచి 561 మార్కులు సాధించిన పద్దాని వెన్నెల వారి తల్లిదండ్రులు పద్దాని జనార్ధన్ నిర్మలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ మాట్లాడుతూ నిరంతరం అధ్యాపకుల కఠోర శ్రమ, విద్యార్థుల కృషి, పట్టుదల తల్లిదండ్రుల ప్రోత్సాహం అందరి సమిష్టి కృషి వల్ల ఈ ఫలితాలు వచ్చాయని అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వీరితోపాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు పూర్తిస్థాయి ఉత్తీర్ణత శాతం సాధించినందుకు అధ్యాపకులకు, విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానంలో నిలుస్తారని భవిష్యత్తులో సాధించే ఘనవిజయాలు వారిని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబడతాయని అటువంటి భవిష్యత్తు వారికి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ పి తిరుపతి రావు, ఎ రామేశ్వర్ రావు, పి.సురేష్, ఎస్ శ్రీధర్, రవీంద్ర బాబు, ప్రిన్సిపాల్ కె.ఎస్. ఎన్.మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ టి.పరమేశ్వరి, పి.కవిత, ఎం.దుర్గా భవాని, మేరీ, విజయలక్ష్మి, ఆనంద్ మదిలెట్టి, సింధూర్ ప్రబంధన్ తదితరులు పాల్గొన్నారు.



## రామాలయంలో శ్రీ గరుడ హనుమద్ మూర్తుల స్థాపన

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జనంపల్లి పురేందర్ రెడ్డి**

**కూకట్ పల్లి, మే 2 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి రామాలయ దేవాలయంలో గత పది రోజుల నుంచి అంగరంగ వైభవంగా పలు పూజా కార్యక్రమాలు జరుగుచున్నాయి. పూజా కార్యక్రమానికి రామాలయ మాజీ చైర్మన్ గొట్టుముక్కల పెద్ద భాస్కర రావు సమక్షంలో రామాలయం దేవాలయంలో పూజా కార్యక్రమంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులు తెలంగాణ ప్రజానీకానికి, కూకట్ పల్లి ప్రజలు ఎల్లప్పుడూ ఉండాలని సుఖసంతోషాలతో అష్ట శ్వర్యాలతో ఆరోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అనంతరం మాజీ చైర్మన్ గొట్టుముక్కుల పెద్ద భాస్కరరావు జనంపల్లి పురేందర్ రెడ్డిని శాలువతో సన్మానం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీధర్, సూర్యనారాయణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## గట్టు మండలానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను మంజూరు చేయాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 2 (ప్రభాత ఉదయం)**

అక్షరాస్యతలో వెనుకబడిన గట్టు మండలానికి తక్షణమే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ను తక్షణమే ఏర్పాటు చేయాలని గట్టు మండలం బాలల హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గట్టు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బాలల హక్కుల పరిరక్షణ వేదిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ గట్టు మండలంలో మొత్తం 46 ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని, సుమారు 9,000 మంది పిల్లలు విద్యను కొనసాగిస్తున్నారు అని అన్నారు. కానీ విద్యార్థులకు తగ్గట్టు సౌకర్యాలతో కూడిన ప్రభుత్వ పాఠశాలల లేవు అని, ప్రభుత్వ ఉపాధ్యాయుల కొరత వలన పిల్లలు చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. తక్షణమే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ను ఏర్పాటు చేసే ప్రభుత్వం కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఎంవిఎఫ్ కోఆర్డినేటర్ ఎం. సాయికుమార్ మాట్లాడుతూ ఆడపిల్లల చదువులకు ఇబ్బంది కలగకుండా టెన్త్ క్లాస్ పాస్ అయిన విద్యార్థులు అందరిని ఇంటర్మీడియట్ లో జాయిన్ చేసే విధంగా బాలల హక్కుల పరిరక్షణ వేదిక బాధ్యత తీసుకోవాలని సూచించారు. . ఈ కార్యక్రమంలో 30 మంది సభ్యులు కన్వీనర్లు,కో కన్వీనర్లు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్‌లో ఘనంగా శ్రీ షిరిడి సాయిబాబా 18వ వార్షికోత్సవం

**ప్రత్యేక పూజలు నిర్వహించిన కమిటీ చైర్మన్ సాధు ప్రతాప్ రెడ్డి**

**కూకట్ పల్లి, మే 2 (ప్రభాత ఉదయం)**



కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ డివిజన్ లో వెలసిన శ్రీ షిర్డీ సాయిబాబా మందిరశీ 18వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సాధు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నసమారాధన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం గుడి చైర్మన్ అనంతరం గుడి చైర్మన్ సాధు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఏ కష్టం వచ్చినా ఆలయాలకు వెళ్లి తమ కష్టాన్ని చెప్పుకుం టారని, అలాగే మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని అన్నారు. బాబా దయవల్ల బాలాజీ నగర్ డివిజన్ లోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ బాబాని వేడుకున్నారు. ఈ కార్యక్రమానికి వేల సంఖ్యలో భక్తులు పాల్గొని సాయిబాబా వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు



## విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**అటు క్రీడలో..ఇటు విద్యలో రాణించిన క్రీడాకరులు**

**ప్రతిభ చాటిన కరాటే క్రీడాకారులకు ఘన సన్మానం**

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 2(ప్రభాత ఉదయం)**

విద్యార్థులు కష్ట పడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరాటే శ్రీహరి అన్నారు. ఇటీవల విడుదలైన పదో తరగతి, ఇజటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కరాటే క్రిడాకారులు జితేంద్ర 585/600, సుప్రీతి 545/600 జశ్వంతి 557/600, నాగేంద్ర 514/600, ఐశ్వర్య 491/600 మార్కులు, ఇంటర్మీడియట్ ఫస్టియర్ లో సిరి మహాలక్ష్మి 457/470, అక్షయ 435/470, మార్కులు సాధించారు. ఈ మేరకు శనివారం గద్వాల ఇండోర్ స్టేడియంలో కరాటే క్రీడాకారులను ఆయన శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కరాటే క్రీడలలో బ్లాక్ బెల్ట్ సాధించిన క్రీడాకారులు విద్యలో కూడా అత్యున్నత మార్కులు సాధించడం గర్వకారణం అని అన్నారు. చదువుకు, క్రిడలకు మధ్య సరైన సమతుల్యతను కాపాడుకుంటూ.. ఇటు క్రీడల్లోనూ, అటు చదువులోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరచడం నేటి విద్యార్థులకు ఆదర్శనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**భూ తగాదాలే కారణమంటూ**

**కుటుంబ సభ్యుల ఆరోపణలు**

**మల్దకల్, మే 2(ప్రభాత ఉదయం)**



మండలంలోని మద్దెలబండ తండాకు చెందిన చంద్రునాయక్(50) శనివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. భూ తగాదాల కారణంగానే చంపేసి ఉంటారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మద్దెల బండ తండాకు చెందిన చంద్రూనాయక్ సర్వే నంబర్ 32లో 2 ఎకరాల భూమి, సర్వే నంబర్ 375లో ఒక ఎకరభూమి వ్యవసాయ భూమిని దాయాదులైన బొడియా రాములు నాయక్ అక్రమించుకుని రికార్డులోకి మార్చుకున్నారు. అప్పటి నుంచి ఇద్దరీ మధ్య భూతగాదాలు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం తెల్లవారుజామున చంద్రు నాయక్ పొలం వద్ద ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు మ దారుణంగా కొట్టి చంపారు పోలీసులు సంఘటన స్థలికి చేరుకొని క్లూస్ టీమ్‌తో ఆధారాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం గద్వాల జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోస్టు మార్టం అనంతరం మృతదేహాని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతునికి భార్యతో పాటు కుమారుడు, కూతురు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు మల్దకల్ పోలీసులు కేసు నమోదు చేశారు. కాగ చంద్రు నాయక్ 3 ఎకరాల భూమిని రాములు నాయక్ కబ్జా చేసుకున్నాడని, మృతుని రాములు నాయక్ కుటుంబ సభ్యులే హత్య చేసి ఉంటారని కటుంబ సభ్యులు ఆరోపించారు. చంద్రు నాయక్ భూమిని రాములు నాయక్ దౌర్జన్యంగా అక్రమించుకోవడంతో బాధితుడు తహసీల్దార్, కార్యాలయం చుట్టు తిరిగిన అధికారులు సమస్య పరిష్కరించలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇటీవల మల్దకల్ తహసీల్దార్ కార్యాలయ అధికారులు తమ పరిధిలో లేదంటూ ఎండార్స్మెంట్ ఇచ్చినట్లు సమాచారం.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు పని చేయాలి: ఎమ్మెల్యే జిఎంఆర్







**కాంగ్రెస్ హయాంలోని ప్రజలకు సంక్షేమ ఫలాలు**

**ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించాలి**

**కొత్తకోట, మే 2 ( ప్రభాత ఉదయం)**

ప్రజా సంక్షేమం కోసం, గ్రామ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేయాలని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జిఎంఆర్ సూచించారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన కొత్తకోట, మదనాపూర్ మండలాల సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితర ప్రజాప్రతినిధులతో నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని, వివిధ అంశాలపై దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కొత్తకోట మండల సర్పంచ్ ల సంఘము అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన అప్పరాల సర్పంచ్ మాసన్న ని, మదనపురం మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన తిరుమలాయపల్లి సర్పంచ్ రాములు లను తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కొత్తకోటలో పలు వివాహ కార్యక్రమాలకు హాజరై ఆశీర్వదించిన ఎమ్మెల్యే జియంఆర్ నూతన వధూవరులను ఆశీర్వదించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608